మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేద్దాం



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  ఎడిటర్ : నంద కిషోర్  సంపుటి : 08  సంచిక : 35  శనివారం  05 - 07 - 2025  పేజీలు: 8  వెల: 4



## కేంద్రం సంచలన నిర్ణయం

- కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ
- దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే జేలుకే..

మన గళం, న్యూఢిల్లీ : ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హోం శాఖ 2లో..

## చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు షర్మిల విన్నపం

- వంగవీటి మోహన రంగా 78వ జయంతి సందర్భంగా షర్మిల నివాళి
- విజయవాడ పశ్చిమ బైపాస్‌కు రంగా పేరు పెట్టాలని డిమాండ్
- గతంలోనే కాంగ్రెస్ పార్టీ ఇదే డిమాండ్ ను తీసుకొచ్చిందన్న షర్మిల

మన గళం, అమరావతి : దివంగత కాంగ్రెస్ నేత వంగవీటి మోహన రంగా పేరును విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగా 78వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆయనకు నివాళులర్పించిన ఆమె, ఈ మేరకు కూటమి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర



2లో..

## రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం ఆగ్రహం

- అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం
- గత ప్రభుత్వం వల్లే భూ వివాదాలు పెరిగాయని విమర్శ

మన గళం, అమరావతి : రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశా రు. భూ సమస్యల పరిష్కారం లో జాప్యం జరుగుతుం డటంపై అధికారుల తీరును ఆయన తప్పుబట్టారు. శుక్రవారం సచివాలయంలో రెవెన్యూ శాఖపై నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. శాఖ పనితీరు పట్ల సీఎం ఏమాత్రం సంతృప్తిగా లేరని సమాచారం. గత పాలకుల వైఫల్యాల కారణంగానే రాష్ట్రంలోని 2లో..



## విజయ్ ని సీఎం అభ్యర్థిగా ఎంపిక




- తమ పార్టీదే గెలుపంటూ పార్టీ నేతల ధీమా
- ప్రజల కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్న విజయ్

మన గళం డెస్క్ : తమిళనాడు రాజకీయాల్లో ప్రముఖ సినీ నటుడు దళపతి విజయ్ తన తన జోరు పెంచారు. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ కీలక ప్రకటన చేసింది. పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన విజయ్‌ను ఎన్నుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు పార్టీ కార్యనిర్వాహక మండలి సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వెల్లడించింది. ఇటీవలే రాజకీయాల్లోకి 2లో..

## వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం





- మార్కాపురంలో రూ.1,290 కోట్ల తాగునీటి పథకానికి పవన్ శంకుస్థాపన
- రంపాలు, కుత్తుకలంటూ బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టీకరణ
- గత పాలకుల్లో ఇంకా రౌడీయిజం ఆలోచనలు ఉన్నాయని ఆరోపణ
- సామాన్యులను భయపెడితే సహించేది లేదు పవన్

మన గళం, ప్రకాశం: వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను నిర్లక్ష్యంగా వదిలివేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజం చేశారని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ. 1,290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని 2లో..



## పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా

- పాక్ వద్ద ఉన్న 81 శాతం ఆయుధాలు చైనావేనని భారత ఆర్మీ వెల్లడి

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్‌ను చైనా తమ ఆయుధాలను పరీక్షించేందుకు ఒక ప్రయోగశాలగా మార్చుకుందని, అయితే కీలక సమయాల్లో ఆ ఆయుధాలు విఫలమవుతున్నాయని భారత సైన్యం సంచలన విషయాలు వెల్లడించింది. పాక్‌కు చెందిన 81 శాతం సైనిక సంపత్తి డ్రాగన్ దేశం సరఫరా చేసిందేనని స్పష్టం చేసింది. ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ ఇటీవల జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు 2లో..

## సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దు

- బెదిరింపులకు భయపడబోమని వ్యాఖ్య
- ప్రతిపక్షం గొంతు నొక్కాలని చూడటం సరికాదన్న బొత్స



మన గళం, అమరావతి : ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను పూర్తిగా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వాగ్దానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ, తమను బెదిరింపులతో, కేసులతో భయపెట్టాలని చూసినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ మోసపూరిత 2లో..

## ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

- ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని జగన్ ఆరోపణ
- గుంటూరు జిల్లా దళిత సర్పంచ్‌పై దాడిని ప్రస్తావించిన జగన్
- వైసీపీ శ్రేణులపై పథకం ప్రకారమే దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య
- సీఎం చంద్రబాబుకు పదవిలో కొనసాగే అర్హత లేదంటూ విమర్శ

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ కరువైందని, ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో 2లో..



## కేంద్రం సంచలన నిర్ణయం



కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి. ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హోమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందట. దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని, వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తించడానికి కేంద్రం ఓ టీమ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ దేశ వ్యతిరేక కార్యాకలాపాలపై దృష్టి పెడుతుంది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ గురుపత్వంత్ సింగ్ పన్నులాంటి వారి ఖాతాలు కూడా ఇండియాలో బ్యాన్ అవ్వనున్నాయి. ఈ కొత్త పాలసీ కోసం సోషల్ మీడియా కంపెనీలతో పాటు అమెరికా ప్రభుత్వంతో కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

## విజయ్ ని సీఎం అభ్యర్థిగా ఎంపిక

అడుగుపెట్టిన విజయ్, టీవీకే పార్టీని స్థాపించి తొలి మహానాడు ద్వారా తన సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజకీయాలు సినిమాల్లా కాదని, ఇది చాలా సీరియస్ వ్యవహారమని ఆయన అన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా, భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంక్షేమం కోసమే తన సినీ జీవితాన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని, వారి కోసమే తన పోరాటం ఆశయాలను ప్రజల ముందుంచారు. 2026 ఎన్నికల్లో తమ పార్టీదే గెలుపని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని గతంలోనే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాజకీయాలు సినిమాల్లా కాదని, ఉంటుందని విజయ్ స్పష్టం చేశారు. తాజా ప్రకటనతో తమిళనాడు రాజకీయాల్లో విజయ్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు.

## పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా

చేశారు. మనకు వాస్తవంగా ముగ్గురు శత్రువులు. అందులో పాకిస్థాన్ మొదటిది. దానికి చైనా నుంచి అన్ని విధాలా సహాయం అందుతోంది. పాక్ వద్ద ఉన్న 81 శాతం సైనిక హార్డ్‌వేర్ చైనా నుంచి వచ్చిందే. తమ సైనిక పరిజ్ఞానాన్ని పరీక్షించుకునేందుకు పాక్‌ను చైనా ఒక ల్యాబ్‌లా వాడుకుంటోంది" అని ఆయన అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పుడు, డీజీఎంఓ స్థాయి చర్చల సమయంలో భారత సైనిక వ్యూహాలకు సంబంధించిన సమాచారాన్ని బీజింగ్ ఎప్పటికప్పుడు ఇస్లామాబాద్‌కు చేరవేసిందని సింగ్ తెలిపారు. పాకిస్థాన్‌కు చైనాతో పాటు టర్కీ నుంచి కూడా మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత క్షిపణులను అడ్డుకోవడంలో పాక్ వద్ద ఉన్న చైనా తయారీ హెచ్‌క్యూ-9, ఎల్‌వై-80 రక్షణ వ్యవస్థలు పూర్తిగా విఫలమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాల ప్రకారం, 2020-2024 మధ్య చైనా ఆయుధ ఎగుమతుల్లో 63 శాతం ఒక్క పాకిస్థాన్‌కే చేరాయి.

## చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు షర్మిల విన్నపం




బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ఆమె సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. "పేదల పక్షపాతిగా, వారి అభ్యున్నతే లక్ష్యంగా తుది శ్వాస వరకు పోరాడిన గొప్ప నేత వంగవీటి మోహన రంగా. ఆయన జ్ఞాపకార్థం విజయవాడ బైపాస్‌కు ఆయన పేరు పెట్టాలి" అని షర్మిల కోరారు. కాజ టోల్ గేట్ నుంచి చిన్న అవుటుపల్లి వరకు ఉన్న 47.8 కిలోమీటర్ల ఈ రహదారికి 'వంగవీటి మోహన రంగా జాతీయ రహదారి'గా నామకరణం చేయాలని ఆమె సూచించారు. ఈ డిమాండ్‌ను గతంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిందని, ఇప్పుడు రంగా జయంతి సందర్భంగా మరోసారి గుర్తు చేస్తున్నట్లు షర్మిల స్పష్టం చేశారు.

# రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి ప్రతి గ్రామంలో భూ వివాదాలు, సర్వే సమస్యలు తీవ్రమయ్యాయని చంద్రబాబు ధ్వజమెత్తారు. తహసీల్దార్ కార్యాలయాల్లో వేల సంఖ్యలో అర్జీలు పరిష్కారానికి నోచుకోకుండా పేరుకుపోవడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత రావాలంటే భూ సమస్యలను వేగంగా పరిష్కరించడం, సేవలను సులభతరం చేయడం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. మహానాడులో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదిలోగా భూ సమస్యలను పరిష్కరించి తీరుతామని ఈ సందర్భంగా చంద్రబాబు పునరుద్ఘాటించారు. కేవలం పైపైన మార్పులు కాకుండా, క్షేత్రస్థాయి నుంచి రెవెన్యూ శాఖలో సమూల ప్రక్షాళన చేస్తే తప్ప ఫలితాలు రావని ఆయన భావిస్తున్నారు. సిబ్బంది కొరత, పనిభారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటూనే, రెవెన్యూ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ సమీక్ష అనంతరం భూ సమస్యల పరిష్కారంపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది.

## సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దు

మొదటిపేజీ తరువాయి విధానాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళతామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పుడు అమలు చేయకపోవడం ప్రజలను వంచించడమేనని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడం సరైన పద్ధతి కాదని బొత్స హితవు పలికారు. ఇటువంటి వైఖరిని ప్రభుత్వం మార్చుకోవాలని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం గొంతును నొక్కాలని చూడటం సరికాదని తెలిపారు.

# ఏపీలో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలి

ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తున్నారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వర్రావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోంది. నాగమల్లేశ్వర్రావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారింది. పలుమార్లు బెదిరించినా, భయపెట్టినా వెనకడుగు వేయకపోవడంతో, రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుంది. చంద్రబాబు గారు స్వయంగా ప్రోత్సహిస్తూ, తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయి. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను" అంటూ జగన్




తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం

హెచ్చరించారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజ జీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు పవన్ కల్యాణ్. 'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం



జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చాం. రౌడీలకు, గుండాలకు భయపడితే రాజకీయాలు చేయలేం. 2029లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. మీ అంతు చూస్తామని అంటున్నారు... అసలు మీరు అధికారంలోకి రావాలి కదా?. మీరు ఎలా వస్తారో మేమూ చూస్తాం. వ్యక్తిగతంగా నాకు వైసీపీ నేతలపై కక్ష లేదు. సగటు మధ్యతరగతి మనిషిని భయభ్రాంతులకు గురి చేస్తే దాన్ని ఎదుర్కొని ఇక్కడ దాకా వచ్చాం. మీకు 151 సీట్లు వచ్చి నేను రెండు చోట్ల ఓడిపోయినా మిమ్మల్ని ఎదుర్కొన్నా. నేను సినిమా నుంచి వచ్చిన వాడినే.. కానీ సినిమా డైలాగులు చెప్పను. గొంతులు కోసేస్తాం... మెడకాయలు కోసేస్తాం అంటే మేమైనా చొక్కా విప్పి చూపిస్తామా. సినిమాలో డైలాగులు చెప్పడానికి నేను కూడా నిజం జీవితంలో ఇబ్బంది పడుతుంటా. వైసీపీ నాయకులు అద్భుతమైన పాలన చేసి ఉంటే 11 సీట్లు వచ్చేవి కాదు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో కీలక మార్పు!

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల ప్రవేశాలకు సంబంధించి ఈఏపీసెట్ కౌన్సెలింగ్ మరో రెండు రోజుల్లో ప్రారంభంకానుంది. ఈ మేరకు ఇప్పటికే కౌన్సెలింగ్ షెడ్యూల్ కూడా ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం జులై 7 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు సెట్ కన్వీనర్ గణేష్ కుమార్ వెల్లడించారు. మొదట జులై 17 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించాలని ప్రకటించారు. జులై 17 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ప్రవేశాలు పూర్తి చేయాలని భావించారు. అయితే తెలంగాణలో ఇప్పటికే కౌన్సెలింగ్ మొదలైనందున వారితో పాటే కౌన్సెలింగ్ పూర్తి చేసేందుకు షెడ్యూల్‌లో మార్పులు చేశారు. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను జులై 5న ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రకటన విడుదల చేయనున్నారు. మొత్తం మూడు విడతల్లో ఈఏపీసెట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపులను జులై 7 నుంచి 16వ తేదీ వరకు అవకాశం ఇస్తారు. బ్రాంచీలు, వెబ్‌ఐచ్ఛికాల నమోదుకు జులై 10 నుంచి 18 వరకు అవకాశం ఉంటుంది. జులై 19న ఐచ్ఛికాల మార్పు చేసుకోవచ్చు. జులై 22న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు జులై 23 నుంచి




26వ తేదీలోపు ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 4వ తేదీ నుంచి అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లో తరగతులు మొదలవుతాయి. కాగా ఈ ఏడాది నిర్వహించిన ఈఏపీసెట్ 2025 ఇంజనీరింగ్‌లో 1,89,748 మంది అర్హత సాధించిన సంగతి తెలిసిందే. వీరందరికీ సీట్లు కేటాయించనున్నారు. కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీయూఈటీ) యూజీ 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. మే 13 నుంచి జూన్ 4వ తేదీ వరకు జరిగిన ఆన్‌లైన్ రాత పరీక్షలకు మొత్తం 13,54,699 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 10,71,735 మంది పరీక్షలకు హాజరయ్యారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పలు రకాల వైద్య పరికరాల కొనుగోలుకు పర్చేజ్ కమిటీ ఆమోదం

మనగళం, కర్నూలు :ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు వైద్యపరికరాల కొనుగోలుకు పర్చేజ్ కమిటీ ఆమోదించినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన తన ఛాంబర్ లో పలు వైద్యపరికరాల కొనుగోలుకు కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా 1.రెండు ఆటో క్లియర్, కొనుగోలు 2.రెండు హీమోడయాలసిస్ మిషన్ల కొనుగోలు - 3. ఏఎంసి లో కొత్త ఆక్సిజన్ ప్యానెల్ల మరమ్మత్తు మరియు పునరుద్ధరణలు, మొత్తం లైన్ మార్పుతో. 4. ఎయిర్ కంప్రెసర్ కొనుగోలు -1 5.సర్జికల్ పోస్ట్ ఆపరేటివ్ విభాగానికి ఫ్లోర్ బెడ్స్ - 4. 6.రేడియాలజీ విభాగానికి డీఆర్ ప్యానెల్లు మరియు 2 కంప్యూటర్ సిస్టమ్ల కొనుగోలు చేయడానికి కమిటీ ఆమోదించిందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఇవి ఎంతగానో తోడ్పడతాయన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, జనరల్ సర్జరీ హెచ్ ఓ డి, డాక్టర్ పి.హరిచరణ్, ఆర్థోపెడిక్ హెచ్ ఓ డి, డాక్టర్ కె. శ్రీనివాసులు, ఎండోక్రైనాలజీ హెచ్ వోడి డాక్టర్ పి.శ్రీనివాసులు, అనస్తీసియా ప్రొఫెసర్, డా.సుధీర్, మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. లక్ష్మిబాయి, డిప్యూటీ సీఎస్ఆర్ ఎంవో, డాక్టర్. పద్మజ,, డాక్టర్ శివ బాల, అసోసియేట్ ప్రొఫెసర్,ఇంచార్జి ఏఆర్ఎంఓ డాక్టర్ సునీల్ ప్రశాంత్, ఆసుపత్రి ఏడి మల్లేశ్వరమ్మ, ఏవో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మానికొండ సూర్యవతి ఆశయాల కోసం కృషి చేస్తాం

మనగళం, కర్నూలు :మానికొండ సూర్యవతి వర్ధంతి సందర్భంగా ఇంద్ర గాంధీ నగర్, జోహారాపురం ముజాఫర్ నగర్, ఐద్వ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ నగర్ లో సుజాత అధ్యక్షతన ముజాఫర్ నగర్ లో లక్ష్మి అధ్యక్షతన జోహారాపురంలో వేణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ, ఐద్వ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణమ్మ, అలివేలమ్మ మాట్లాడుతూ మహిళా సంఘం ఏర్పాటులో ప్రధాన బాధ్యతలు తీసుకొని పనిచేసే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేయడం కోసం కృషి చేసిన మహనీయురాలు మానికొండ సూర్యవంతి అని అన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తన పోరాట స్ఫూర్తిని నేటితరం మహిళలు గుర్తు చేసుకోవాలన్నారు. మానికొండ సూర్య స్ఫూర్తితో నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఐద్వా మహిళా సంఘంతో కలిసి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు సావిత్రి, విజయలక్ష్మి, రాధా, అమీనా తదితరులు పాల్గొన్నారు.



# జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



మనగళం, కర్నూలు :జూలై 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అజి బాబు కోరారు. స్థానిక కార్మిక కర్షక భవన్ నందు ప్రజాశక్తి ఆధ్వర్యంలో ప్రచురించిన సార్వత్రిక సమ్మె ప్రత్యేక సంచికను ఉద్యోగ సంఘాలు కార్మిక సంఘాల నాయకత్వంలో ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు సురేష్ కుమార్, దావీదు, నవీన్ పాటి హేమంత్ కుమార్, యోహా సువా, ప్రజాశక్తి మేనేజర్ నరసింహ, ఎడిషన్ ఇంచార్జి చంద్రయ్య, విలేఖరి మునిస్వామి, సిఐటియు నాయకులు విజయ్, సాయి బాబా, నారాయణస్వామి, ఈరన్న, ప్రభాకర్, గోపాల్, సుధాకరప్ప, అబ్దుల్ దేశాయ్, రాముడు, పిఎస్ గోపాల్ మోహన్, నరసింహులు, మహమూద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను మార్పు చేస్తూ తీసుకొని వచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. లేబర్ కోడ్స్ అడ్డుకోవడం కార్మికుల పోరాటం వల్లే సాధ్యమవుతుందని తెలియజేశారు. 2020 నుండి పోరాటాల వల్లనే లేబర్ కోడ్స్ అమలు కాకుండా అడ్డుకోవడం జరుగుతుందని తెలియజేశారు. జూలై 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కార్మికులకు నష్టదాయకమైన విధానాల్ని అడ్డుకోవడం సాధ్యమవుతుందని తెలియజేశారు.

## అల్లూరి పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం

– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



మనగళం, కర్నూలు :దేశ స్వాతంత్ర్య పోరాటంలో మన్యం వీరుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్ర ఎంతో కీలకమైందని ఆయన పోరాటస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి బ్రిటీష్ వారిపై పోరాడారని వారిని స్మరించుకోవడం జాతి ఎప్పటికీ మరవకూడదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి అల్లూరి సీతారామరాజు బ్రిటీష్ వారిపై పోరాడి ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేద్దాం



మనగళం, కర్నూలు పోరాట యోధులు స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్.బి.నవ్య అల్లూరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు మరియు గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ బి. నవ్య మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జన్మదినం సందర్భంగా పోరాట యోధుడు , స్వాతంత్ర సమరయోధుడు కి ఘనంగా నివాళులు అర్పించుకోవడం మన బాధ్యత, ఆయన స్ఫూర్తితో మనం దేశభక్తి ని మరింత పెంచుకోవడం మరియు దేశ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అని అన్నారు. ప్రభుత్వ సేవలో మనం ఉన్నాం కావున ఆ మహానుభావుడి స్ఫూర్తితో మనం ప్రజలకు మరింత గా సేవలు చేయాలని కోరారు. గిరిజన సంఘం నాయకులు గిరిజనుల పట్ల జరుగుతున్న అసమానతలను తెలిపారు. వాటిని దృష్టిలో పెట్టుకొని సరిచేసే చర్యలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీలకు చెందిన సమస్యలను వెరిఫై చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మన జిల్లాలో ఉన్న ట్రైబల్ గ్రామాలకు మౌలిక వసతులు ,కావలసిన త్రాగు నీరు ,రోడ్లు ,కరెంటు మొదలగు సమస్యలను జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేస్తూ ఉండడం జరుగుతుందని ఇంకా మిగిలిపోయినవి ఏవైనా ఉంటే వాటిని కూడా జిల్లా అడ్మినిస్ట్రేషన్ అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగువీర లేవరా దీక్షబోని సాగర అంటూ తెలుగుజాతిని చైతన్య పరిచిన అల్లూరి సీతారామరాజు కు ఘనంగా నివాళులు అర్పించుకుంటున్నాను ,ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు చేస్తామని, అల్లూరి సీతారామరాజు జీవితంలో జరిగిన సంఘటనలు సబికులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేజీబీవీలో సీట్లు పెంచి గిరిజనులకు తప్పక ప్రవేశాలు కల్పించాలని, అన్యాయం జరిగిన గిరిజనులకు రావలసిన ఇంటి స్థలాలు, ఇండ్లు, కాంపెన్సేషన్ లు మొదలగు బెనిఫిట్స్ అన్ని వెంటనే ఇప్పించే చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడవ శనివారం ఎస్సీ /ఎస్టీ గ్రీవెన్స్ కు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశానికి డి.అర్.ఓ. వెంకటనారాయణమ్మ ,సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, ఇన్చార్జి ట్రైబల్ ఆఫీసర్ కొండయ్య, కలెక్టరేట్ ఏవో శివ రాముడు,టూరిజం అధికారి విజయ, సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు, తాహసిల్దార్ రమేష్, కలెక్టరేట్ సూపరిన్డెంట్లు గోవింద్ సింగ్, వెంకటేశ్వర్లు,శ్రీనాథ్,ఇంద్రాణి, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ఎరుకల రాజు, కుశలన్న, హరి ,ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రామరాజు, చంద్రప్ప, వెంకటేష్, లంబాడ సంఘం నాయకులు యోగేష్ నాయక్, శంకర్ నాయక్, కైలాష్ నాయక్ లు మరియు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన రంగా 78వ జయంతి ఉత్సవాలు.

మన గళం అవుకు : కాపు బలిజ యువ సేన నంద్యాల జిల్లా అధ్యక్షులు గుడిపాటి అరవింద్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా గారి 78వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అవుకు పట్టణంలోని సంఘం కార్యాలయంలో కాపు బలిజ సంక్షేమ సేన నంద్యాల జిల్లా అధ్యక్షులు దంతెల రమణ, రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు, పేద వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా అని అన్నారు. సామాన్య ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన ఘన చరిత్ర మోహన రంగా గారికి మాత్రమే దక్కిందని ఆయన పోరాట పటిమను కొనియాడారు. రంగా గారి స్ఫూర్తితో నేటి యువతరం బలిజ కాపుల అభ్యున్నతి, రాజ్యాధికారం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు గుడిపాటి రామకృష్ణ, ఆకుల వెంకటయ్య, కొండమీది మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# రియల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి జంకుతున్నవిదేశీ ఇన్వెస్టర్లు...

మన గళం రియల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ఇన్వెస్టర్లు జంకుతున్నారు. రాజకీయ, భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రియల్ ఎస్టేట్ రంగం జోలికి వెల్లడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఏడాది ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులు ఏడాది ప్రాతిపదికన 33 శాతం తగ్గి 1.69 బిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు కొల్లీర్స్ తాజా నివేదికలో వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో 2,533.30 మిలియన్ డాలర్లు(2.53 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు పెట్టారు. కానీ, దేశీయ పెట్టుబడిదారులు అత్యధికంగా నిధులు చొప్పించారు. గడిచిన మూడు నెలల్లో 642.8 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు. రియల్ ఎస్టేట్ రంగ వృద్ధిలో దేశీయ ఇన్వెస్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, 2021లో మొత్తం పెట్టుబడుల్లో వీరి వాటా 16 శాతంగా ఉండగా, 2024 నాటికి రెండింతలు పెరిగి 34 శాతానికి చేరుకున్నట్టు కొల్లీర్స్ ఇండియా సీఈవో బాదల్ యాగ్నిక్ తెలిపారు.

# అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలి

మనగళం, కర్నూలు :మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు గారి చిత్ర పటానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటం చేసి ప్రాణాలర్పించిన యోధుడు , బ్రిటీష్ వారితో పోరాటాలు చేసిన అల్లూరి సీతారామరాజు గారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఎ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, కమాండ్ కంట్రోల్ సిఐ శివశంకర్, ఆర్ ఐలు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్ , ఆర్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఎఆర్ పోలీసులు ఉన్నారు.



## డోన్ లో - స్వామి వివేకానంద వర్ధంతి



మన గళండోన్ స్వామి వివేకానంద, భారతీయ తత్వవేత్త, ఆధ్యాత్మిక గురువు, రామకృష్ణ మిషన్ స్థాపకుడు, 1902 జూలై 4న కలకత్తా సమీపంలోని బేలూరు మఠంలో మరణించారు. 1863 జనవరి 12న జన్మించిన ఆయన, రామకృష్ణ పరమహంస శిష్యుడిగా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందారు. 1893లో చికాగోలో జరిగిన విశ్వమత సమ్మేళనంలో ఆయన ప్రసంగం హిందూ తత్వశాస్త్రాన్ని పాశ్చాత్య ప్రపంచానికి పరిచయం చేసింది. "అరైస్, అవేక్, అండ్ స్టాప్ నాట్ టిల్ ది గోల్ ఈజ్ రీచ్డ్" అనే ఆయన సందేశం యువతను స్ఫూర్తిపరిచింది. వేదాంతం, సమాజ సంస్కరణలపై ఆయన రచనలు, "రాజయోగ", "కర్మయోగ", "జ్ఞానయోగ" ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాయి. 1897లో రామకృష్ణ మిషన్‌ను స్థాపించి, విద్య, సేవ, ఆధ్యాత్మికతను ప్రోత్సహించారు. ఆయన ఆలోచనలు భారతీయ సంస్కృతిని, జాతీయోద్యమాన్ని బలోపేతం చేశాయి. వివేకానంద జన్మదినం జాతీయ యువజన దినోత్సవంగా జరుపబడుతుంది. ఆయన జీవితం, సేవలు ఇప్పటికీ లక్షలాది మందిని ప్రేరేపిస్తున్నాయి.అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమం ఆర్మీ రామయ్య, రాజపుత్ కమలేష్ , %ఎఖ% హరినాయుడు, ముదిరాజ్ లక్ష్మీనారాయణ, ఓబీసీజిల్లా ప్రధానకార్యదర్శి కోడిఅశోక్, ఓబీసీ జిల్లా హాస్టల్ కన్వీనర్ అవుకు వెంకటేశ్వర్లు ,సోషల్ మీడియా ఆరబోలు వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



మనగళం, ఎమ్మినూరు పట్టణంలో విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం వ్యాపారాన్ని అరికట్టాలని, మద్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం(పి.వై.ఎల్) డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎక్సైజ్ సిఐ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో ఉన్న మద్యం దుకాణాల యాజమాన్యాలు సమయపాలన పాటించడం లేదని అన్నారు. డబ్బే ధ్యేయంగా వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. అనధికారకంగా బెల్ట్ షాపుల రూపంలో పట్టణంలో చాలామంది దుకాణాలలో ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మద్యాన్ని అమ్ముతున్నారని తెలియజేశారు. మరికొన్నిచోట్ల మద్యం షాపుల వారే పక్కనే ఉన్న చిరువ్యాపారస్తుల ద్వారా మద్యం బాటిళ్లను అధిక ధరలకు ప్రజలకు అమ్ముతున్నారని అన్నారు. మద్యం గొలుసు వ్యాపారం జరుపుతున్న వారిపై నేటి వరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. అంతేకాకుండా కర్ణాటక మద్యం బాటిళ్లను విచ్చలవిడిగా టెట్రా ప్యాక్ లు రూపంలో అమ్ముతున్నారని తెలిపారు. ప్రధానంగా సోగుణారు రోడ్డు నందు మద్యం వ్యాపారస్తుల ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నట్లు తెలిపారు. అలాగే పెద్ద బావి దగ్గర ఉన్న వైన్ షాప్ ద్వారా కూడా అప్పుడప్పుడు అల్లర్లు జరగడం వలన కాలనీ మహిళలు , చిన్నారులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కావున అధికారులు తక్షణమే స్పందించి బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై, మద్యం రూపంలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న చోట్ల వైన్ షాపులను తొలగించాలని మరో చోటుకు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు రాజు,మధు,బుజ్జన్న,వీరంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేద రోగులకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసా



**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

మనగళం, ఆత్మకూరు :పేదరోగులకు ముఖ్యమంత్రి సహాయానిది ఎంతో భరోసా ఇస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆత్మకూరు పట్టణంలిని ఎంపీ కార్యాలయంలో శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కు భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన సోముల నిర్మలమ్మ అనే భాధితురాలికి రూ లక్ష ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎంపీ అందించారు.

## డోన్ పట్టణంలో కీ.శే. శ్రీమతి. ఇంధిరాగాంధీ మరియు కీ.శే. శ్రీ. రాజీవ్‌ంధీ గారి విగ్రహాలను పునః ప్రతిష్టించాలి

**- డోన్ శాసన సభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారిని మరియు స్థానిక మున్సిపల్ చైర్మన్,స్థానిక మున్సిపల్ కమీషనర్ లనుకలసి వినతి పత్రం ఇచ్చిన**

**- డోన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, న్యాయ వాది డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్,**



మన గళండోన్ ఈ దేశానికి ప్రధానమంత్రులుగా పనిచేసి,తమ ప్రాణాలను అర్పించిన కీ.శే. శ్రీమతి ఇంధిరాగాంధీ మరియు కీ.శే. శ్రీ. రాజీవ్‌ంధీ గార్ల విగ్రహాల ను డోన్ పట్టణంలో పునః ప్రతిష్టించాలని డోన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, న్యాయ వాది డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్లు ఈరోజు డోన్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి గారిని మరియు స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీ సప్త శైల రాజేష్ గారి ని, మున్సిపల్ కమీషనర్ శ్రీ ప్రసాద్ గౌడ్ లను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం డోన్ పట్టణంలో వున్న కీ.శే. శ్రీమతి ఇందిర గాంధీ విగ్రహాన్ని రోడ్ వెడల్పులో భాగంగా తొలగించగా, సమైక్యా ఆంధ్ర ఉద్యమ కాలంలో కొంతమంది వ్యక్తులు దుర్గమ్మ దేవాలయం దగ్గర వున్న కీ.శే. శ్రీ. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయటం జరిగింది. ప్రస్తుతం ఆ విగ్రహం కేవలం మొండెంతో మాత్రమే దుర్గమ్మ దేవాలయం దగ్గర వున్నది.ఈ దేశంకోసం ప్రాణాలు అర్పించిన కీ.శే. శ్రీమతి. ఇంధిరాగాంధీ మరియు కీ.శే. శ్రీ. రాజీవ్ గాంధీ గార్ల విగ్రహాలను డోన్ పట్టణంలో పునః ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలోడోన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, న్యాయ వాది డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్ధన్, డిసిసి కార్యదర్శి ఆర్. గోపినాథ రావ్,డోన్ మండల అధ్యక్షులు పఠాన్ మహబూబ్ హుస్సేన్, పట్టణ ఉపాధ్యక్షులు హనుమాన్, డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్,డిసిసి కార్యదర్శి మధు సుధన్ రెడ్డి, డోన్ పట్టణ అధ్యక్షులు వై. శేఖర్, ప్యాపిలి మండల అధ్యక్షులు శనగల మహేంద్ర నాయుడు, లు పాల్గొన్నారు.


## డానిష్ ఆస్ఫాల్ట్ రీ-ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీ రోడ్డు పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి బిసి..



మన గళం సంజామల : డానిష్ అస్ఫాల్ట్ రీ.. ఇన్ఫోర్సింగ్ టెక్నాలజీ రోడ్డు పైలెట్ ప్రాజెక్టు ను రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం బనగానపల్లి నియోజవర్గం సంజమల మండలం లో ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్.ఆయన నిరంతరం కొత్త టెక్నాలజీని అన్వేషిస్తుంటారు. ఇతర దేశాల్లో రోడ్లకు సంబంధించి వస్తున్న అధునాతన టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలనేది ఆయన విధానం. ఆయన ఆలోచనలు, అందిస్తోన్న ప్రోత్సహంతో ఇటువంటి కొత్త విధానాలకు శ్రీకారం చుడుతున్నాం. గతంలో 20 టన్నుల సామర్థ్యం గల లారీలు మన రోడ్లపై తిరిగేవి. అయితే నేడు సిమెంట్, గ్రానెట్ ఫ్యాక్టరీల రాకతో దాదాపు 80 టన్నులకు పైగా బరువులతో లారీలు తిరుగుతున్నాయి. దీంతో కేవలం 3 %-% 4 ఏళ్లలోనే రహదారులు దెబ్బతింటున్నాయి. వీటికి తగినట్లుగానే మన రోడ్ల సామర్థ్యం కూడా పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.కావున నేడు ఇటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రిగారి సూచనల మేరకు ఈ రహదారిని ప్రయోగాత్మకంగా ప్రారంభించాం. డెన్మార్క్ కు చెందిన ఈ ఆధునాతన టెక్నాలజీని. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన హీత్రో ఎయిర్‌పోర్ట్ , దుబాయ్ మెట్రో, 7 మోటార్‌వే (జర్మనీ) లాంటి ప్రాజెక్టుల్లో ఇప్పటికే విజయవంతంగా ఉపయోగించారు. అయితే సాధారణంగా ఒక్క కి.మీ కు రోడ్డు నిర్మాణానికి రూ. 24 లక్షలు ఖర్చవుతోంది. నేడు ఈ టెక్నాలజీ ద్వారా అది రూ. 28 లక్షలకు పెరుగుతుంది.. అయితే రోడ్ల జీవిత కాల పరమితి మాత్రం 3 సంవత్సరాల నుంచి దాదాపు 8 %-% 10 సంవత్సరాలకు పెరగనుంది. ఆయా ప్రాంతాల్లో భూమిలో బలాన్ని బట్టి కూడా ఈ రోడ్ల జీవిత కాల పరిమితి మరింత పెరిగే అవకాశం కూడా లేకపోలేదు. రాష్ట్రంలో అధునాతమైన టెక్నాలజీలను అందిపుచ్చుకుని, ప్రజలకు మెరుగైక రవాణా సౌకర్యాల కల్పించాలన్నదే మన ముఖ్యమంత్రి అభిలాష. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలపై ముఖ్యమంత్రి చర్చించి, వారి సూచనలు, సలహాల మేరకు తదుపరి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. ఈ ట్రయిల్ రన్ విజయవంతం అయితే దీన్ని ఏ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లడం , లేదంటే ఇంతకంటే తక్కువ వ్యయంతో, ఎక్కువ నాణ్యతతో కూడిన టెక్నాలజీలను అందిపుచ్చుకునేందుకు ఆలోచిస్తున్నాం. మనకు గతంలో ఎంతో క్వాలిటీతో కూడిన తారు, మెటీరియల్స్ మనకు లభించేవి. ప్రస్తుతం 20 ఏళ్ల నాటి నాణ్యత రోడ్లలో ఉండటం లేదు. గత ప్రభుత్వంలో చేసిన పాపాలు మనల్ని మనల్ని వెంటాడుతున్నాయి. ఆ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఏ ఒక్క రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదు. నేడు గతంలో పాడైన రహదారులను మరమ్మతులును పూర్తి చేయడానికి వనరుల కొరత నెలకొంది. గత ప్రభుత్వంలో అనేక గ్రాంట్ లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ నిధులు కేటాయించకపోవడం వల్ల నేడు మా ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల అప్పులు తీర్చాల్సిన పరిస్థితి. అభివృద్ధితో కూడిన నాయకత్వం. అరాచక నాయకత్వానికి మధ్య వ్యత్యాసంను నేడు ప్రజలంతా చూస్తున్నారు. నేడు నిత్య విద్యార్థిగా మన గౌరవ ముఖ్యమంత్రి పనిచేస్తుంటారు. ఆయన సూచనల మేరకు గుజరాత్, అస్సాం వంటి రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి రోడ్లను పరిశీలించడం జరిగింది. అస్సాం వంటి ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు పడుతుంటాయి. అయినప్పటికీ అధునాతన టెక్నాలజీలతో కూడిన రహదారులు వేయడం వల్ల అక్కడ మన్నిక సాధ్యమవుతోంది. నేను మంత్రి అయిన తర్వాత. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి రాని అవకాశం నేడు సంజామల మండలానికి రావడం నిజంగా ఈ ప్రాంత వాసుల అదృష్టం. ఈ రోడ్లకు సంబంధించి నాణ్యతా ప్రమాణాల విషయంలో సాంకేతికంగా కూడా పరిశీలించి, పరిశోధించి.అంతిమంగా సీఎంగారి సూచనల మేరకు ఒక నిర్ణయానికి రావడం జరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో అనేక రహదారుల నిర్మాణం ప్రారంభించాము.వాటిని కూడా త్వరలో అత్యంత వేగంగా పూర్తి చేస్తాం.అంతరం ఆర్ బీ శాఖ ఈ ఎన్ సీ రామచంద్ర మాట్లాడుతూ డానిష్ ఆస్ఫాల్ట్ రీ-ఇన్ఫోర్సింగ్ అనే టెక్నాలజీ ద్వారా రోడ్ల జీవిత కాల పరిమితి దాదాపు 10 ఏళ్ల వరకు పెరుగుతోంది. అదే సమయంలో ఆయా రోడ్లపై గుంతలు, గోతులు పడే పరిస్థితి తగ్గుతోంది. హెవి వెహికల్స్ వెళ్లిన ఈ టెక్నాలజీ ద్వారా ఆయా రోడ్లపై భారం పడదు. ఈ రోడ్లలో రెండు రకాల ఫైబర్లను కలిపి వాడటం వల్ల రోడ్డును బలోపేతం చేయడంతో పాటు, జీవిత కాల పరిమితిని కూడా పెంచుతోంది. నేడు డెన్మార్క్ చెందిన డానిష్ ఫైబర్ వారు. ట్రయిల్ రన్ కింద చేపట్టడం జరిగింది. ఇక్కడ వచ్చిన ఫలితం ఆధారంగా రాష్ట్ర మొత్తంగా ఈ విధానం అవలంభించడంపై మంత్రి సూచనలకు అనుగుణంగా పనిచేస్తాం అని అన్నారు .



## పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేయాలి



**- వర్గ విభేదాలు పక్కన పెట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలి**

**- ఎంపీ బస్తిపాటి నాగరాజు**

మనగళం, ఆలూరు నియోజకవర్గంలోని దేవనకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆలూరు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజులు సమావేశమయ్యారు. అలూరు నియోజకవర్గంలో పార్టీ విబేధాలు సరిదిద్దేందడం తో పాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ అధిష్టానం ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లుగా జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు లను రెండు రోజుల కిందట నియమించింది. ఈ మేరకు దేవనకొండలోని ఓ ఫంక్షన్ హాల్ లో నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన కో ఆర్డినేటర్లు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలన్నారు.. నియోజకవర్గంలో ఏలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇక్కడ నెలకొన్న పార్టీ విబేధాలను సరిదిద్దేందుకే తమను ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు గా నియమించిందన్నారు. గడిచిన ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఆలూరులో ఓడిపోయామని , అందరు వర్గ విబేధాలను వీడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. అనంతరం సపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎంపీ నాగరాజు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, దేవనకొండ మండల అధ్యక్షుడు విజయ్ భాస్కర్, మండలంలోని టిడిపి సర్పంచులు, ఎంపిటీసులు, క్లస్టర్ , యూనిట్ ఇంచార్జి లు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం :దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (03.07.2025) శ్రీ కె. ఉదయా భాగవతార్, మైదుకూరు, కడపజిల్లా వారిచే శివలీలలు పై హరికథాగానం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ హరికథాగానం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి తబల సహకారాన్ని శ్రీ కె.సి. నటరాజ, కీబోర్డు సహకారాన్ని వై. శ్రీనివాసరాజు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ ???? పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. %వ% నిత్యకళారాధన కార్యక్రమాలు

## శ్రీశైల గో సంరక్షణకు భారీ విరాళం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (04.07.2025) దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణకు విరాళం 5. 1,00,116/-లను ఉప్పలపాటి నందీశ్వర రాయల్, నెల్లూరు వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



## శ్రీ శ్రీశైల లా భ్రమరాంబ మల్లికార్జున స్వామి అన్నప్రసాదానికి భారీ విరాళం




మనగళం శ్రీశైలం : ఈ రోజు (04.07.2025) దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,11,000/-లను శ్రీ సీమ మనీష్ నువాల్, నాగపూర్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ఆన్లైన్ ద్వారా ఉచిత స్పర్శదర్శనం టికెట్లు





మనగళం శ్రీశైలం : సామాన్య భక్తుల సౌకర్యార్థం జూలై 1న తిరిగి ప్రారంభమైన ఉచిత స్పర్శదర్శనం ఉచిత స్పర్శదర్శనానికి భక్తుల నుంచి అనూహ్య స్పందన ఉచిత స్పర్శదర్శనం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు ఉచిత స్పర్శదర్శనాలలో భక్తులు అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ఆన్లైన్లో టోకెన్ల జారీ జూలై 1వ తేదీ నుంచి ప్రారంభించబడిన శ్రీస్వామివార్ల ఉచిత స్పర్శదర్శనానికి భక్తులనుంచి అనూహ్య స్పందన లభించిదని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉచిత స్పర్శదర్శనం పున: ప్రారంభించిన రోజున తాను పలువురు భక్తులతో ముఖాముఖిగా సంభాషించి, వారి అభిప్రాయాలను అడగడం జరిగిందన్నారు. భక్తులందరు కూడా ఉచిత స్పర్శదర్శనం ప్రారంభం పట్ల ఎంతో సంతృప్తివ్యక్తం చేశారన్నారు. గతంలో వలనే వారంలో నాలుగురోజులపాటు అనగా మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఉచిత స్పర్శదర్శన సదుపాయ ఏర్పాట్లకు సంబంధించి ఈ రోజు (04.07.2025) కార్యనిర్వహణాధికారివారు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అన్ని విభాగాల యూనిట్ అధికారులు మరియు పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ సామాన్య భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచడంలో భాగంగానే ఈ ఉచిత స్పర్శదర్శనం పునః ప్రారంభించడం జరిగిందన్నారు. శ్రీమల్లికార్జునస్వామివారిని భక్తులు స్వయంగా స్పర్శించడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతిని పొందుతారన్నారు. అందుకే ఈ ఉచిత స్పర్శదర్శన నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ఏ ఒక్క భక్తుడు కూడా ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండాలన్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిన బాధ్యత దేవస్థానంపై ఉందన్నారు. ఈ కారణంగా ఈ ఉచిత స్పర్శదర్శన విధివిధానాల గురించి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఉచిత స్పర్శదర్శనం పొందగోరే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ఉచిత స్పర్శదర్శన టోకెన్లను ఆన్లైన్లో అందుబాటులో ఉంచాలని నిర్ణయించడం జరిగింది. ప్రస్తుతం స్పర్శదర్శనం టికెట్లు మరియు ఆయా ఆర్జితసేవాటికెట్లను పొందినట్లుగా భక్తులు ఉచిత స్పర్శదర్శనం కాగా ఉచిత స్పర్శదర్శనానికి సంబంధించి రోజుకు 1000 టోకన్లు మాత్రమే అందుబాటులో . %షష.ంతీఅయిఅశ్రీఖనవఝుర్ష్టుఖుఎ.శీతీస్త్ర షష. ఖజ్ఞావఎ-జూశ్రీవం.ఖజూ.స్త్రశీజ.అఅ% ఈ ఉచిత టోకన్లు పొందవచ్చు. ప్రస్తుతం పరోక్ష సేవ విధానానికి అమలులో ఉన్నట్లుగానే ఈ ఉచితటోకన్లు కూడా భక్తులు ఒక్కరోజు ముందుగా ఆన్లైన్ ద్వారా పొందవలసివుంటుంది. అనగా మంగళవారం మధ్యాహ్నం స్పర్శదర్శనం చేసుకోవలసిన భక్తులు సోమవారం నాడే నిర్దిష్ట సమయంలోగా ఈ టోకన్లు ఆన్లైన్ నందు పొందవలసివుంటుంది. ఆన్లైన్ లో టోకన్లు పొందే సమయంలో భక్తుల పేరు, చిరునామా, ఆధార్నం మరియు ఫోను నెంబర్లను విధిగా నమోదు చేయవలసి వుంటుంది. భక్తులు ఆన్లైన్ ద్వారా పొందిన టికెట్లను స్కానింగ్ చేయడం ద్వారా మరియు ఆధార్ గుర్తింపుతో పోల్చిన తదుపరే భక్తులను దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. ఉచిత స్పర్శదర్శనం విధానంలో పారదర్శకత మరియు జవాబుదారీతనం కోసం ఈ ఆన్లైన్ టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతోంది. కాగా మధ్యాహ్నవేళల తరువాత ఆలయశుద్ధి, మంగళవాయిద్యాలు, సుసాంధ్యము, ప్రదోషకాల పూజలను నిర్వహించవలసి వున్నం దున మధ్యాహ్నం గం. 1.45ల నుంచి ఈ ఉచిత స్పర్శదర్శనం కల్పించబడుతోంది. కాగా ఎవరైనా ఈ ఉచిత ఆన్లైన్ టోకెన్ విధానాన్ని దుర్వినియోగం చేసినట్లయితే చట్టప్రకారం తగు చర్యలు చేపట్టబడుతాయి. కావున భక్తులందరు కూడా తగువిధంగా ఆన్లైన్ ద్వారా టోకన్లను పొంది, స్వామివారి ఉచిత స్పర్శదర్శనాన్ని పొందవలసినదిగా కోరుతున్నాము.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి ఈ రోజు (04,07,2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీ భాగవతంలో చెప్పబడింది. ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. దైవశక్తి సమాజంలో ఏదో కొన్ని వర్గాలకు పరిమితం కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉందని తెలియజెప్పే మన విశిష్ట సంస్కృతి యొక్క ఉదాత్త వైఖరికి తార్కాణంగా ఈ గ్రామదేవత ఆరాధనను పేర్కొనవచ్చు. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చన ను నిర్వహించబడ్డాయి.

## దత్తాత్రేయస్వామి వారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (03.07.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో. నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# ఇద్దరూ అంతర్ జిల్లా దొంగలు ఆరెస్ట్



మన గళం బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్ జిల్లా దొంగలు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 20 తులాల బంగారు వాటి విలువ 7 లక్షల 50 వేల రూపాయలు విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్ శు క్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.02.2025 వతేది రాత్రి 10.00 గంటల సమయములో కొండపేటలో రాత్రి ఇంటి దొంగతనం కేసులో దొంగిలించబడిన సుమారు 20 తులాల బంగారు ఆభరణాలు, మొత్తం విలువ సుమారు 7,50,000/- రూపాయలు గల వాటిని బనగానపల్లి పోలీస్ స్టేషన్ %జ×%, ప్రవీణ్ కుమార్ , %వా×% దుగ్గి రెడ్డి మరియు క్రైమ్ టీం కలిసి వివిధ రకాల కోణాలలో విచారించి టెక్నికల్ సాంకేతికతను తీసుకొని ఒక నెల వ్యవధిలోనే ఈ కేసులో పురోగతిని సాధించి భరత్ కుమార్ మరియు మహేష్ లను దొంగతనం చేసిన వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి సుమారు 20 తులాల బంగారు ఆభరణాలను మరియు ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకోవడమైనది. భరత్ కుమార్ అనే వ్యక్తి కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అనంతపురం జిల్లా మోటార్ సైకిల్ దొంగతనము చేసిన మూడు కేసులు వున్నవి. మహేష్ అనే వ్యక్తి పైన నెల్లూరు నందు రాపూరు పోలీస్ స్టేషన్లో, జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ నందు బ్యాగ్ లిఫ్టర్ గా కేసులు వున్నవి. 04.07.2025 వ తేది ఉదయం భరత్ కుమార్ మరియు మహేష్ లను పట్టుకుని వారి వద్ద నుండి సుమారు 20 తులాల ఆభరణాలను స్వాదీనము చేసుకొని ముద్దాయిలని రిమాండు నిమిత్తము బనగానపల్లి %జీఖీజవీ% గారి వద్దకు పంపుతున్నాము. ఈ కేసు నందు శక్తివంచన లేకుండా కృషి చేసినటువంటి బనగానపల్లె కానిస్టేబుల్ సుబ్బరామకృష్ణ , నాగన్న మరియు ప్రదీప్ కర్నూలు జిల్లా %వ్రా% అభినందించారు. బనగానపల్లి టౌన్ ప్రజలకు విజ్ఞప్తి దయచేసి ఇంటి నుండి వేరే గ్రామాలకు వెళ్ళేటప్పుడు ఇంటిలో బంగారు, వెండి ఆభరణాలు మరియు డబ్బులు ఉండకుండా వాటిని లాకర్లలో బ్యాంకులలో పెట్టుకోండి. రాత్రివేళ వేడిగా ఉందని కింద ఇంటికి తాళం వేసి ఇంటి పైకి వెళ్లి నిద్రించేటప్పుడు ఇంటిలోని బంగారు, డబ్బులు దొంగిలించే అవకాశం ఉంది. జాగ్రత్త.బంగారు విలువ పెరిగినందుకు గాను కర్ణాటక, మహారాష్ట్ర మరియు హైదరాబాద్ రాష్ట్రాలకు చెందిన దొంగలు మనవద్దకు వచ్చి దొంగతనం చేస్తున్నారు. కావున పోలీసు వారు ఇటువంటి నేరాలు జరగకుండా నివారిస్తున్నందున ప్రజలు కూడా అందుకు సహకరిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలపడమైనది.

## రైతులకు ఉచితంగా కోడెదూడలు ఇవ్వడం అభినందనీయం


మనగళం, నందికొట్కూరు :దేశానికి అన్నం పెట్టే రైతులకు ఉచితంగా కోడెదూడలు ఇవ్వడం అభినందనీయమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. జిల్లాలోని నందికొట్కూరు మండలం బిజినేముల గ్రామంలో శు క్రవారం శ్రీ కృష్ణ గోశాల సోసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు 12 ఎద్దులు ( కోడెలను) నిరుపేద రైతులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రైతులకు వెన్నుదన్నుగా ఉండాలన్నారు. శ్రీ కృష్ణ గోశాల సోసైటీ వారు విలువైన కోడెదూడలు దానం చేయడం మంచి నిర్ణయం అన్నారు. గోశాలలో ఆవులకు పూజలు చేసి రైతులతో సమావేశమైయ్యారు.


ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

శనివారం
05 - 07 - 2025


మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## దహాగా పాత్రలో అమీర్‌ఖాన్ ఫస్ట్‌లుక్ రిలీజ్





మనగళం, : సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' నిర్మాణం నుంచే అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. లోకేష్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అమీర్‌ఖాన్, నాగార్జున వంటి అగ్ర తారలు భాగం కావడంతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాపై హైప్ క్రియేట్ అయింది. ప్రతినాయకుడు సైమన్ పాత్రలో ఇప్పటికే విడుదల చేసిన నాగార్జున ఫస్ట్‌లుక్ అందరిని ఆకట్టుకుంది. గురువారం దహాగా అనే పాత్రలో అమీర్‌ఖాన్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో ఆయన ట్కస్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్టిల్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచందర్, రచన-దర్శకత్వం: లోకేష్ కనకరాజ్, తెలుగు రిలీజ్: ఏషియన్ మల్టీప్లెక్సెస్.

## మూడు రోజులు సెల్‌ఫోన్‌కు దూరం



మనగళం, సమంత ఆరోగ్యంపై చాలా శ్రద్ధ తీసుకుంటుంది. తన ఫిట్‌నెస్ వీడియోలను తరచూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది. కొన్ని సందర్భాల్లో తాత్వికతను ప్రతిబింబించే కొటేషన్స్‌తో అభిమానులకు ప్రేరణనిస్తుంది. తాజా ఇంటర్వ్యూలో ఈ భామ తన జీవితాన్ని బాగా ప్రభావితం చేసిన ఓ మంచి అలవాటు గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. అనారోగ్యం బారిన పడిన తర్వాత తన జీవనశైలిలో చాలా మార్పులు చేసుకున్నానని, అన్నింటికంటే ముఖ్యంగా ఓ మూడు రోజులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల ఎప్పుడూ లేనంతగా మానసిక ప్రశాంతత లభించిందని చెప్పింది. 'ఓ సందర్భంలో మూడు రోజుల పాటు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని బలంగా నిర్ణయించుకున్నా. సెల్‌ఫోన్ స్విచాఫ్ చేసిపెట్టా. మొదట కొంత ఇబ్బందిగా అనిపించినా తర్వాత మెల్లగా అలవాటైంది. నాలో ఏదో తెలియని ప్రశాంతత మొదలైందనే భావన కలిగింది. మెదడు చురుగ్గా పనిచేసింది. నిర్ణయాల విషయంలో స్పష్టత వచ్చింది. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటే ఇంత ప్రశాంతంగా ఉండొచ్చా అని నేను ఆశ్చర్యపోయా' మొదట కొంత ఇబ్బందిగా అనిపించినా తర్వాత మెల్లగా అలవాటైంది. నాలో ఏదో తెలియని ప్రశాంతత మొదలైందనే భావన కలిగింది. మెదడు చురుగ్గా పనిచేసింది. నిర్ణయాల విషయంలో స్పష్టత వచ్చింది. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటే ఇంత ప్రశాంతంగా ఉండొచ్చా అని నేను ఆశ్చర్యపోయా' అని చెప్పుకొచ్చింది సమంత. ప్రస్తుతం ఈ భామ తెలుగులో 'మా ఇంటి బంగారం' చిత్రంలో నటిస్తున్నది.

## ఛాలెంజ్‌గా తీసుకొని మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా!






మనగళం, 'గతంలో ఎస్వీసీ సంస్థ నిర్మించిన 'జాను' సినిమాలో నటించాను. 'తమ్ముడు' కోసం ఆ సంస్థ నుంచి మళ్లీ కాల్ రాగానే మరో ఆలోచన చేయకుండా వచ్చి ఆడిషన్ ఇచ్చాను. లుక్‌టెస్ట్‌లో ఓకే అయ్యాను. డైరెక్టర్ శ్రీరామ్‌వేణు ఈ సినిమా గురించి చెబుతూ 'అడవుల్లో షూటింగ్ చేయాల్సి వుంటుంది.. అభ్యంతరం అయితే చెప్పండి?' అనడిగారు. నేను ఛాలెంజ్‌గా తీసుకొని చేస్తానని చెప్పాను. అలా ఈ ప్రాజెక్ట్‌లోకి ఎంటరయ్యాను.' అని కథానాయిక హర్ష బొల్లమ్మ తెలిపారు. నితిన్ కథానాయకుడిగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన ప్రస్టేజియస్ మాస్ ఎంటైర్టైనర్ 'తమ్ముడు' నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర కథానాయికల్లో ఒకరైన వర్ష బొల్లమ్మ గురువారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు. 'ఇందులో నా పాత్ర పేరు చిత్ర. నితిన్ క్యారెక్టర్ పేరు జై. హీరోకు డ్రైవింగ్ ఫోర్స్‌లా నా పాత్ర ఉంటుంది. జై కు అన్ కండిషనల్‌గా సపోర్ట్ చేస్తుంది చిత్ర. మా మధ్య రిలేషన్ చాలా బావుంటుంది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసేసే కేరక్టర్ చిత్రది. ఈ సినిమాకోసం మార్షల్ ఆర్ట్స్ కూడా నేర్చుకున్నా. 'బిగిల్' మూవీ తర్వాత ఫిజికల్‌గా నేను శ్రమించిన సినిమా ఇదే. లయ ఇందులో కీరోల్ చేశారు. ఆమెతో కలిసి పని చేయడం గొప్ప ఎక్స్‌పీరియన్స్.' అని చెప్పారు వర్ష బొల్లమ్మ. దట్టమైన మారేడుమిల్లి అడవిలో షూటింగ్ చేశామని, వర్షాకాలం కావడంతో పాములు, తేళ్లూ కూడా కనిపించేవని, రాత్రిపూట కాగడాలు పట్టుకొని తిరగాల్సొచ్చేదని, అందరం ప్రాణం పెట్టి ఈ సినిమాకు పనిచేశామని వర్ష తెలిపారు. 'నితిన్ చాలా కామెడీగా ఉండే ఫన్ పర్సన్. ఆయనతో పనిచేయడం గొప్ప ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉంటాయి. ఇదో విజువల్ ట్రీట్. థియేటర్లోనే చూడాల్సిన సినిమా ఇది. ప్రస్తుతం 'కానిస్టేబుల్ కనకం' అనే వెబ్ సిరీస్‌తో పాటు ఇంకా పేరు నిర్ణయించని సిరీస్‌లోకూడా నటిస్తున్నా. అలాగే రెండు సినిమాలు కూడా కన్ఫర్మ్ అయ్యాయి. వాటి డీటెయిల్స్ త్వరలో చెబుతా. సైకో కిల్లర్‌గా కనిపించాలనేది నా కోరిక. అలాంటి అవకాశం వస్తే వదులుకోను.' అని చెప్పుకొచ్చారు వర్ష బొల్లమ్మ.

## 17ఏళ్ల తర్వాత కలిసి నటించబోతున్న అక్షయ్ కుమార్, సైఫ్‌అలీఖాన్



మనగళం, బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్ కుమార్, సైఫ్‌అలీఖాన్ 17 ఏళ్ల విరామం తర్వాత కలిసి నటించబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ 'హేవాన్' పేరుతో ఓ థ్రిల్లర్ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. గురువారం ఈ సినిమా తాలూకు అధికారిక ప్రకటన వెలువడింది. 'తషాన్' (2008) చిత్రం తర్వాత ఈ ఇద్దరు స్టార్‌హీరోలు కలిసి నటిస్తుండటం విశేషం. 'సీట్‌ఎడ్జ్ థ్రిల్లర్ ఇది. ఈ కథకు అక్షయ్‌కుమార్, సైఫ్‌అలీఖాన్ పర్‌ఫెక్ట్ ఛాయిస్‌లా అనిపించారు. ఆగస్ట్‌లో ఈ చిత్రాన్ని సెట్స్‌మీదకు తీసుకొస్తాం. వచ్చే ఏడాది ప్రథమార్థంలో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తాం' అని దర్శకుడు ప్రియదర్శన్ తెలిపారు. ఇటీవల విడుదలైన 'కన్నప్ప' చిత్రంలో శివుడి పాత్రలో మెప్పించారు అక్షయ్‌కుమార్. ప్రస్తుతం ఆయన 'భూత్‌బంగ్లా' చిత్రంలో నటిస్తున్నారు.

## ప్రబల శక్తుల కాలాతీత యుద్ధం




మనగళం, 'ఐదు వేల ఏళ్ల నుంచి కోట్లాది ప్రజలు ఆరాధించే అమరమైన పురాణేతిహాస గాథ ఇది. రామాయణం ఒక వాస్తవం. మన చరిత్ర. భారతీయ ధర్మానికి, త్యాగానికి ప్రతీక ఆ శ్రీరాముడు. అపరిమిత శక్తికి, ప్రతీకారేచ్ఛకు ప్రతినిధి రాక్షస రావణుడు. ఈ రెండు అత్యంతం ప్రబల శక్తుల కాలాతీత యుద్ధానికి వేదికగా, వెండితెర అపురూప దృశ్యకావ్యంలా రామాయణగాథను మీ ముందుకు తెస్తున్నాం' అంటూ 'రామాయణ: ది ఇంట్రడక్షన్' పేరుతో విడుదల చేసిన 'రామాయణ' గ్లింప్స్ ఆద్యంతం అబ్బురపరిచేలా సాగింది. భారతీయ ఇతిహాసగాథ రామాయణంను వెండితెర దృశ్యమానం చేస్తూ నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'రామాయణ' చిత్రంలో రాముడిగా రణబీర్‌కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్నారు. రావణ పాత్రధారిగా యష్ కనిపించనున్నారు. ఈ సినిమా మొదటిభాగం 2026 దీపావళికి, ద్వితీయ భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం హైదరాబాద్‌తో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో గ్లింప్స్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఐమాక్స్ ఫార్మాట్‌తో తెరకెక్కిన 'రామాయణ' గ్లింప్స్ ఆద్యంతం అధునాతన గ్రాఫిక్స్ హంగులతో అలరించింది. ఆస్కార్ విజేతలు హాన్స్ జిమ్మర్, ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు. మన సంస్కృతికి ఆత్మ వంటి రామాయణాన్ని అత్యంత శ్రేష్టతతో తెరకెక్కిస్తున్నామని దర్శకుడు నితేశ్ తివారి తెలిపారు.



## విశ్వనాథన్ అండ్ సన్స్?

మనగళం, : భిన్నమైన కథల్ని రాసుకొని, వాటిని విభిన్నంగా మలచడంలో దర్శకుడు వెంకీ అట్లూరి దిట్ట. తొలిప్రేమ, సార్, లక్కీభాస్కర్.. ఈ మూడు సినిమాలే అందుకు సాక్ష్యాలు. ప్రస్తుతం ఆయన తమిళ అగ్రహీరో సూర్యతో ఓ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. సితార ఎంటైర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. మమితా బైజు కథానాయిక. ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిల్మ్ సర్కిల్స్‌లో సందడి చేస్తున్నది. ఈ సినిమాకు వెంకీ అట్లూరి 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే ఆసక్తికరమైన టైటిల్ ఫిక్స్ చేశారట. ప్రస్తుతం ఈ టైటిల్ సినీ సర్కిల్స్‌ను విపరీతంగా ఆకర్షిస్తున్నది. మారుతి కారు నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని గతంలో వార్తలొచ్చాయి. అందులో నిజానిజాలు తెలియాల్సివుంది. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.

## బ్యాడ్మింటన్ క్వార్టర్స్‌లో శ్రీకాంత్

మనగళం, భారత షట్లర్ కిడాంబి శ్రీకాంత్ కాల్గెరీలో జరుగుతున్న కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లాడు. సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో శ్రీకాంత్ 21-19, 21-12తో వాంగ్ పొ వీ (చైనీస్ తైపీ)ని ఓడించాడు.



## మాగ్నస్ కార్ల్‌సన్‌కు గుకేష్ షాక్



మనగళం, వరల్డ్ చాంపియన్ గుకేష్... ప్రపంచ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు గట్టి షాకిచ్చాడు. గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జగ్రెబ్ అంచె సూపర్ యునైటెడ్ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ టోర్నీలో గురువారం జరిగిన ఆరో రౌండ్‌లో కార్ల్‌సన్‌ను గుకేష్ చిత్తు చేశాడు. దాంతో టోర్నీలో ఆరు రౌండ్లు ముగిసేసరికి గుకేష్ మొత్తం పది పాయింట్లతో అగ్రస్థానానికి దూసుకొచ్చాడు.

## పాకిస్థాన్‌కు గ్రీన్‌సిగ్నల్
## హాకీ టోర్నీల్లో ప్రాతినిధ్యానికి కేంద్రం ఓకే




మనగళం, న్యూఢిల్లీ: భారత్‌లో పర్యటించేందుకు పాకిస్థాన్ హాకీ జట్లకు గ్రీన్‌సిగ్నల్ దొరికింది. ఆసియాకప్‌తో పాటు ప్రతిష్టాత్మక ప్రపంచకప్ టోర్నీల్లో పాక్ జట్ల ప్రాతినిధ్యానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీంతో రెండు టోర్నీల్లో పాక్ పోటీ దిగుతుందా లేదా అన్న అనుమానాలకు ఎట్టకేలకు తెరపడింది. ఈ విషయాన్ని గురువారం కేంద్ర క్రీడాశాఖ వర్గాలు ధృవీకరించాయి. ఒలింపిక్ చార్టర్‌ను అనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి.

## హర్భజన్ సింగ్‌ను ఇమిటెట్ చేసిన ఈశాన్ కిషన్.. వీడియో వైరల్!




మనగళం, ఇషాన్ కిషన్ కౌంటీ క్రికెట్‌లో సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో హర్భజన్ సింగ్ స్టైల్‌లో బౌలింగ్ చేస్తూ ఒక్క పరుగే ఇచ్చాడు. అతని బ్యాటింగ్ ప్రదర్శన కూడా అద్భుతం. సెంచరీ మిస్ అయినా చెప్పుకోదగ్గ స్కోర్ చేశాడు. బజ్జీని ఇమిటేట్ చేసిన వీడియో వైరల్ అవుతుంది. భారత వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరపున ఆడుతున్నాడు. తను ఇటీవల అద్భుతమైన బ్యాటింగ్, వికెట్ కీపింగ్ తో తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే ఈసారి తను తన బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. సోమర్‌సెట్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ బౌలింగ్ చేయడానికి వచ్చాడు. అక్కడ అతను భారత దిగ్గజ స్పిన్ బౌలర్ హర్భజన్ సింగ్ ను ఇమిటేట్ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇషాన్ కు నాటింగ్‌హామ్‌షైర్ వర్సెస్ సోమర్‌సెట్ మ్యాచ్‌లో బౌలింగ్ చేసే ఛాన్స్ వచ్చింది. అప్పటికే మ్యాచ్ డ్రా అవుతుందని తేలిపోయింది. మ్యాచ్ చివరి ఓవర్ వేయడానికి ఇషాన్ కు అవకాశం దక్కింది. ఇషాన్ మొదటి నాలుగు బంతులను ఆఫ్ స్పిన్ వేశాడు. ఈ క్రమంలో తను హర్భజన్ సింగ్ యాక్షన్‌లో బౌలింగ్ చేస్తూ కనిపించాడు. ఆ తర్వాత అతను సైడ్ మార్చి, లెగ్ స్పిన్ కూడా వేశాడు. ఇషాన్ ఆ ఓవర్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే ఇచ్చాడు. రెండు జట్ల మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. సోమర్‌సెట్ మొదటి ఇన్నింగ్స్‌లో 379 పరుగులు చేసింది. దానికి సమాధానంగా నాటింగ్‌హామ్‌షైర్ మొదటి ఇన్నింగ్స్‌లో 509 పరుగులు చేసింది. ఆ తర్వాత సోమర్‌సెట్ తమ రెండో ఇన్నింగ్స్‌లో చివరి రోజు ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. కౌంటీ క్రికెట్‌లో ఇషాన్ కు ఇది రెండో మ్యాచ్. ఈ మ్యాచ్‌లో ఇషాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఇషాన్ సెంచరీ మిస్ చేసుకున్నప్పటికీ అద్భుతమైన హాఫ్ సెంచరీ సాధించాడు. ఇషాన్ 77 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 8 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. దీనికి ముందు ఇషాన్ తన కౌంటీ అరంగేట్రంలో కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను యార్క్‌షైర్‌పై కేవలం 98 బంతుల్లో 87 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఈశాన్ 12 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి.

## వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీ సెమీస్‌లో హితేశ్, సాక్షి



మనగళం, సెమీస్‌లో హితేశ్, సాక్షి కజకిస్థాన్ వేదికగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీలో భారత బాక్సర్ల జోరు కొనసాగుతున్నది. టోర్నీలో హితేశ్ గులియా, సాక్షి.. సెమీఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాలు ఖాయం చేసుకున్నారు. గురువారం జరిగిన పురుషుల 70 కిలోల క్వార్టర్స్ బౌట్‌లో హితేశ్ 5-0 తేడాతో అల్మాజ్ ఒర్జోబెకెవ్(కజకిస్థాన్)పై అద్భుత విజయం సాధించాడు. కజకిస్థాన్ వేదికగా జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీలో భారత బాక్సర్ల జోరు కొనసాగుతున్నది. టోర్నీలో హితేశ్ గులియా, సాక్షి.. సెమీఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాలు ఖాయం చేసుకున్నారు. గురువారం జరిగిన పురుషుల 70 కిలోల క్వార్టర్స్ బౌట్‌లో హితేశ్ 5-0 తేడాతో అల్మాజ్ ఒర్జోబెకెవ్(కజకిస్థాన్)పై అద్భుత విజయం సాధించాడు. మహిళల 54కిలోల క్వార్టర్స్‌లో సాక్షి.. బ్రెజిల్ బాక్సర్ తతియాన రెజినా డీ జీసస్ చాగస్‌పై అలవోక విజయం సాధించింది. టోర్నీ లో ఇప్పటికే మీనాక్షి (48కి), పూజారాణి (80కి), సంజు (60కి), అనామిక(51కి) పతకాలు ఖాయం చేసుకున్న సంగతి తెలిసిందే.

## గ్రాండ్‌స్లామ్ టైటిల్ మూడో రౌండ్‌కు జొకో



మనగళం, కెరీర్‌లో 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కోసం సుమారు రెండేండ్లుగా వేచి చూస్తున్న నొవాక్ జొకోవిచ్ (సెర్బియా).. ఆ దిశగా తనకు అచ్చొచ్చిన వింబుల్డన్ మరో ముందడుగు వేశాడు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్‌లో ఆరో సీడ్ జొకో.. 6-3, 6-2, 6-0తో బ్రిటన్ ప్లేయర్ డాన్ ఎవాన్స్‌ను చిత్తుగా ఓడించాడు. వరుస సెట్లలో గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకున్న జొకో.. మూడో రౌండ్‌కు ప్రవేశించాడు. మహిళల సింగిల్స్‌లో 8వ సీడ్ పోలండ్ అమ్మాయి ఇగా స్వియాటెక్.. ? క్యాటీ మ్యాక్‌నాలి (అమెరికా) పై గెలిచి మూడో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆమెతో పాటు రిబాకినా (కజకిస్థాన్), మిర్రా అండ్రీవా, పదో సీడ్ ఎమ్మా నవర్రొ (యూఎస్), డిఫెండింగ్ చాంపియన్ క్రెజికొవ (చెక్ రిపబ్లిక్) ముందడుగు వేశారు. పురుషుల డబుల్స్‌లో శ్రీరామ్ బాలాజీ (భారత్), రెయిస్ వరెల (మెక్సికో) ద్వయం.. 6-4, 6-4తో లర్నర్ టైన్, కొవసెవిక్ (యూఎస్) జోడీని ఓడించి రెండో రౌండ్‌కు చేరింది.

## ప్రపంచ పోలీస్ క్రీడల్లో టీటీడీ సెక్యూరిటీ, విజిలెన్స్ అధికారులకు బంగారు, కాంస్య పతకాలు



మనగళం, తిరుమల : అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్ , ఫైర్ గేమ్స్ 2025 పోటీల్లో టీటీడీ సెక్యూరిటీ విజిలెన్స్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు క్రీడా ప్రతిభను ప్రదర్శించి అద్భుత విజయాలు సాధించారు. 45 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో టీటీడీ విజీవో ఎ.సురేంద్ర స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో వీజీవో ఎన్టీవీ రామ్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో జె.శ్యామలరావు విజేతలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల పోలీస్, ఫైర్ విభాగాల నుంచి 9వేల మంది అథ్లెట్లు పాల్గొన్న పోటీల్లో టీటీడీ అధికారుల విజయాలు దేశానికే గర్వకారణమని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీ.వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీంఇండియా పాత రికార్డులను తిరగరాస్తుందా ?



మనగళం : భారత జట్టు ఇంగ్లాండ్‌లో తమ అత్యధిక టెస్ట్ స్కోరు రికార్డును బద్దలు కొట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎడ్జ్‌బాస్టన్‌లో శుభమాన్ గిల్ డబుల్ సెంచరీతో రాణించాడు. 269పరుగులు సాధించి సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు. టీమిండియా 600 పరుగుల మార్కును దాటింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో రెండో టెస్ట్ మ్యాచ్ బుధవారం నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు రెండో రోజు గురువారం టీ టైంకు 550 పరుగుల మార్కును చేరుకుంది. భారత జట్టు ఈ ఇన్నింగ్స్‌లో 600 పరుగుల మార్కును కూడా దాటే అవకాశం కనిపిస్తుంది. టీమిండియా ఇంగ్లాండ్‌లో కేవలం మూడుసార్లు మాత్రమే 600 పరుగుల మార్కును దాటింది. భారత జట్టు ఇంగ్లాండ్‌లో తమ అత్యధిక స్కోరును 2007లో ఓవల్ మైదానంలో నమోదు చేసింది. భారత జట్టు 2007లో ఓవల్ మైదానంలో ఇంగ్లాండ్‌లో అత్యధిక స్కోరును నమోదు చేసింది. ఆ మ్యాచ్‌లో భారత జట్టు 664 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు తరపున దినేష్ కార్తీక్, రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్, ఎంఎస్ ధోని అద్భుతమైన హాఫ్ సెంచరీలు సాధించారు. ఇక అనిల్ కుంబ్లే ఈ మ్యాచ్‌లో సెంచరీ సాధించాడు. దీని కారణంగానే భారత్ ఇంత పెద్ద స్కోరును నమోదు చేయగలిగింది. ఇంగ్లాండ్‌లో భారత్ సాధించిన రెండో అత్యధిక స్కోరు లీడ్స్ మైదానంలో 628 పరుగులు. ఇక మూడో అత్యధిక స్కోరు ఓవల్ మైదానంలోనే 606 పరుగులు చేసింది టీంఇండియా. ఎడ్జ్‌బాస్టన్‌లో చరిత్ర సృష్టిస్తుందా? భారత జట్టు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజు టీ సమయానికి ఏడు వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసింది. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో చరిత్ర సృష్టించే అవకాశం టీం ఇండియాకు ఉంది. భారత జట్టు మరో 101 పరుగులు చేయగలిగితే, ఇంగ్లాండ్‌లో తమ అత్యధిక స్కోరు రికార్డును బద్దలు కొట్టవచ్చు. ప్రస్తుతం భారత జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ 269 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రికార్డును బద్దలు కొట్టడం భారత జట్టుకు ఒక పెద్ద మైలురాయి అవుతుంది. భారత్, ఇంగ్లండ్ మధ్య ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టుపై టీమ్‌ఇండియా పట్టు బిగిస్తున్నది. దిగ్గజాల నిష్క్రమణ వేళ ఈ సిరీస్‌కు ముందు టెస్టు సారథ్య పగ్గాలు అందుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (387 బంతుల్లో 269, 30 ఫోర్లు, 3 సిక్సర్లు) తన కెరీర్‌లో తొలి ద్విశతకంతో చెలరేగాడు. తొలి రోజు జోరును కొనసాగిస్తూ బర్మింగ్‌హమ్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో రికార్డుల దుమ్ము దులిపాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టుపై టీమ్‌ఇండియా పట్టు బిగిస్తున్నది. దిగ్గజాల నిష్క్రమణ వేళ ఈ సిరీస్‌కు ముందు టెస్టు సారథ్య పగ్గాలు అందుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (387 బంతుల్లో 269, 30 ఫోర్లు, 3 సిక్సర్లు) తన కెరీర్‌లో తొలి ద్విశతకంతో చెలరేగాడు. తొలి రోజు జోరును కొనసాగిస్తూ బర్మింగ్‌హమ్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో రికార్డుల దుమ్ము దులిపాడు. గతంలో ఇంగ్లండ్‌లో ఆ దేశంతో ఆడుతూ పెద్దగా ఆకట్టుకోని గిల్.. సారథిగా మాత్రం మూడో ఇన్నింగ్స్‌లోనే డబుల్ సెంచరీతో చెలరేగడంతో మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 587 పరగుల రికార్డు స్కోరు చేసింది. గిల్‌కు తోడు రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) రాణించారు. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లండ్.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసింది. రెండో టెస్టుకు బుమ్రా స్థానంలో వచ్చిన ఆకాశ్ దీప్ (2/36), హైదరాబాదీ పేసర్ సిరాజ్ (1/21) ఆతిథ్య జట్టును ఆరంభంలోనే దెబ్బకొట్టారు. మూడో రోజు ఉదయం సెషన్‌లో భారత బౌలర్లు ఇదే జోరును కొనసాగిస్తే మ్యాచ్ భారత్ చేతిలోకొచ్చినట్టే!

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310